# జూరాల డ్యాంకు ప్రమాదం లేదు..

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



- జలాశయం భద్రంగా ఉంది
- 62 గేట్లలో 58 నిర్విరామంగా పని చేస్తున్నాయి
- పాత ప్రాజెక్టుల పునరుద్ధరణ కొత్త ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- నెట్టెంపాడు ప్రాజెక్టును డిసెంబర్‌లోగా పూర్తి చేస్తాం
- నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలతో కలిసి జూరాల, ర్యాలంపాడు ప్రాజెక్టుల సందర్శన



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో మంత్రి వాకిటి,చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు

**గద్వాల టౌన్, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి నీటి పారుదల ప్రాజెక్టును పూర్తి సామర్థ్యంతో వినియోగించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా,ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ , ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లాలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , పశుసంవర్ధక,యువజన మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, ర్యాలంపాడు రిజర్వాయర్‌లను సందర్శించి,జూరాల ప్రాజెక్టు ఏర్పడిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్ట్ సాంకేతికంగా పూర్తి భద్రంగా కొనసాగుతోందని తెలిపారు. 62 గేట్లలో 58 గేట్లు నిర్విరామంగా పనిచేస్తున్నాయని,తాత్కాలికంగా నాలుగు గేట్లకురోప్ సమస్య తలెత్తినప్పటికీ,దాని వల్ల ప్రాజెక్ట్‌కి ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు.గతంలో ఎన్నో భారీ వరదలను జూరాల డ్యామ్ విజయవంతంగా ఎదుర్కొందని, ఇప్పుడు కూడా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం జాగ్రత్తలు పాటిస్తోందని తెలిపారు. గత దశాబ్ద కాలంలో తెలంగాణలో జరిగిన పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా నిరక్ష్యం చేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ప్రస్తుతం వచ్చిన కొత్త ప్రభుత్వం, గత పాత తప్పిదాలను సరిచేసే దిశగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కేవలం 18 నెలల్లోనే ఇరిగే షన్‌లో ఆపరేషన్ మెయింటెన్స్ పట్ల ప్రత్యేక దృష్టి సారించి ,ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జూరాల డ్యాంపై నుండి భారీ వాహనాలు వెళ్లడాన్ని పూర్వం లోనే నిషేధించేలా సాంకేతిక నివేదికలు ఇచ్చినప్పటికీ,గత ప్రభుత్వ పాలనలో వాటిని పట్టించుకోలేదన్నారు. కానీ ఇప్పుడు సమస్య తీవ్రతను గుర్తించి,జూరాల ఆవరణలోఅల్టర్నేట్ రోడ్, వాహ నాల వంతెన కోసం రూ.100కోట్లు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. అంతేకాకుండా, జూరాల, మంజీరా, నాగార్జున సాగర్ వంటి ప్రధాన ప్రాజెక్టులన్నింటికీ రొటీన్ మెయింటెనెన్స్ చేపట్టి భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలూ జరగకుండా ముందుగానే సాంకేతికంగా సమర్థంగా నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. జూరాల ప్రాజెక్టును పూర్తిగా రీస్టోర్ చేసి, వాటి సామర్థ్యాన్ని పెంచే దిశగా డిసిల్టేషన్, సెడిమెంటేషన్ తొలగింపు పనులు చేపడుతున్నామన్నారు.జూరాలకు అదనంగా గ్యాంట్రీ కోసం రూ.300 కోట్ల నిధులు మంజూరు చేసు న్నట్లు తెలిపారు.ర్యాలంపాడు రిజర్వాయర్ సామర్థ్యాన్ని నాలుగు టీఎంసీల వరకు పెంచేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రస్తుతం రెండు టీఎంసీల వరకు మాత్రమే నీరునిల్వ అవుతుంది,మిగతా రెండు టీఎంసీల సామర్థ్యం అమలు అవుతే రైతులకు గణనీ యమైన లాభం చేకూరుతుందని అన్నారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద మల్లమ్మకుంట రిజర్వాయర్‌కుభూసేకరణ పనులను వేగ వంతం చేయడమే కాకుండా,జూరాలఎడమ కాలువ ద్వారా ర్యాలంపాడు రిజర్వాయర్ పనులను త్వరితంగా పూర్తి చేస్తామని తెలిపారు.నెట్టెంపాడు భూసేకరణ కోసం ఇప్పటికే.. 25 కోట్లు విడుదల చేశామని ,మిగతా మొత్తం త్వరలోనే ఇవ్వబడుతుందని తెలిపారు. నెట్టెంపాడు ప్రాజెక్టుకు రూ.2051 కోట్లు మంజూరు చేసి పనులను వేగంగా జరిపిస్తున్నామని, డిసెంబర్ 2025లోపల 100శాతంపూర్తి చేస్తామన్నారు. మానవవనరుల దృష్టికోణంలోనూ,గత ప్రభుత్వ పాలనలో ఒక్క రిక్రూట్మెంట్ కూడా జరగనప్పుడు,నూతనంగా 11,000 మంది ఇరిగేషన్ ఇంజినీర్లను నియమించడం జరిగింది అనీ,ఇది ఈ ప్రభుత్వ విధేయతకు నిదర్శనమని చెప్పారు.తమ ప్రభుత్వ లక్ష్యం పాత ప్రాజెక్టులకు పూర్తి స్థాయి పునరుత్థానం కల్పిస్తూ, కొత్త ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రాన్ని నీటిలో సమృద్ధిగా ఉంచడ మేనని స్పష్టంచేశారు.ప్రతి రైతు,ప్రతి గ్రామస్థుడు సంతోషంగా ఉండేలా,ప్రభుత్వం నీటిపారుదలశాఖ ద్వారా ఎంతో ప్రామాణికత, బాధ్యతతో పని చేస్తోందని మంత్రి తెలిపారు.



–మిగతా4లో..

## జూరాలకు అనుసంధానంగా మరో బ్రిడ్జి

- వాహనాకల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు
- రూ.100కోట్లు మంజూరు చేస్తాం
- నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**గద్వాల, అమరచింత, జూన్ 28, ప్రభాతార్తః** జూరాల వద్ద అందనంగా మరో బ్రిడ్జి నిర్మాణం చేస్తాం అని బారి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జూరాల ప్రాజెక్టుకు సంబంధించి పలు గేట్ల మరమ్మతులు జరగకపోవడం, అవి పని చేయకపోవడం తో ప్రమాదంలో జూరాల అని పెద్ద ఎత్తున మీడియాలో కథనాలు రావడం, ప్రతిపక్ష పార్టీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ తీరుపై విమర్శలు చేయడంతో.. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి శనివారం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. ముందుగా గద్వాలకు చేరుకున్న మంత్రులు ర్యాలంపాడు రిజర్వాయర్ సామర్థ్యాన్నినాలుగు టీఎంసీలకు పెంచేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. జూరాల ప్రాజెక్టు మీదుగా పెద్దఎత్తున వాహనాల రాకపోకలుజరుగుతున్న కారణంగా బ్రిడ్జికి ముప్పు వాటిలో ప్రమాదం ఉందని, ప్రమాదం జరగకుండా ఉండేందుకు వీలుగా అదనంగా ఒక బ్రిడ్జి నిర్మించేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చర్యలు చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం రూ.100కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రిజూరాల సందర్శన సందర్భంగా ప్రకటించారు.ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే వాహనాల రాకపోకలన్ని ఆ బ్రిడ్జి మీదగా జరగనున్నాయి. మంత్రుల వెంట రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మెగా రెడ్డి, పరిణికా రెడ్డి, విజయుడు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య, కలెక్టర్ సంతోష్ కుమార్ ఉన్నారు.



బ్రిడ్జిని పరిశీలిస్తున్న మంత్రులు ఉత్తమ్,వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు

## ఎన్‌ఎంసీ మార్గదర్శకాలు పాటించాలి

- నారాయణ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణ పేట, జూన్28 ప్రభాతవార్త:** శనివారం నారాయణపేట మండలం పరిధిలోని అప్పక్‌పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రిని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వరరెడ్డితో కలిసి జిల్లా ఆస్పత్రిలోని అత్యవసర విభాగం, జనరల్ వార్డు, ఐసీయూ, జనరల్ మందుల విభాగాలను పరిశీలించారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాలకు అనుగుణంగా మెడికల్ కళాశాలలో అన్ని వసతులు ఉండేలా చూసుకోవాలని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి సూచించారు. అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రిలో ఉన్న వసతి సౌకర్యాలు, అవసరమైన సదుపాయాలు, ఖాళీ పోస్టులు, కళాశాల చుట్టూ ప్రహరీ, మార్చురీ గది నిర్మాణం, జనరేటర్లు, ఆక్సిజన్ ప్లాంటు, ఇంటర్నల్ రోడ్లు, పారిశుద్ధ్య సిబ్బంది, తదితర అంశాలను వివరించారు. జిల్లా జనాభా, మెడికల్ కళాశాల పరిధి, జిల్లా ఆస్పత్రి విస్తీర్ణం,మండలాలు, గ్రామ పంచాయతీలు,ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్‌ల వివరాలు, సర్జరీలు, ఎన్ని జరుగుతాయో సరాసరి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా తెలియ జేశారు. కళాశాల, జిల్లా ఆస్పత్రికి ఇంకా ఏఏ సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరమో గుర్తించి సమగ్ర నివేదిక అందజేయాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌కు సూచించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అనుగుణంగా ఆచార్య పోస్టులు అవసరం. పలు విభాగాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు, అందుబాటులోని సదుపాయాలు, కొత్తగా సమకూర్చాల్సిన వసతుల నివేదిక ఆధారంగా ప్రభుత్వానికి రెండు రోజుల లోపు ప్రతిపాదనలు పంపుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేష్, వైద్య నిపుణులు ఆదిత్య, టీజీ ఎమ్ఐడిసి డీఈ కృష్ణ మూర్తి, ఏఈ సాయి, మురారి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల డిమాండ్లు న్యాయమైనవే..

- జర్నలిస్టుల దీక్షలకు ఎంపీ డీకే అరుణమ్మ సంఘీభావం



దీక్షకు మద్దతు ప్రకటిస్తున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 28, ప్రభాతవార్త:** ఇండ్లస్థలాలు, ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల దీక్షలకు ఎంపీ డీకే అరుణ మద్దతు తెలిపారు. జర్నలుస్టుల దీక్షా శిబిరాన్ని ఆమె సందర్శించి సంఘీభావం తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు నెరవేరే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు గత పదేళ్లుగా మోసపోతూనే ఉన్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు అంటూ నమ్మించి మోసం చేసింది చెప్పారు.గత ప్రభుత్వంలో నాయకులు తప్పులు తెలిసినా ఆనాడు జర్నలిస్టులు రాయకుండా కెసిఆర్ అణచివేశారని, ఇప్పడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చాక అదే బాటలో పయనిస్తోందని ఆరోపించారు.ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు ఇస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విషయం మరిచిపోయారా..? వారి న్యాయపరమైన డిమాండ్లపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలంటూ డిమాండ్ చేశారు. సొంత జిల్లాలో జర్నలిస్టులు గత కొన్ని రోజులుగా ధర్నా చేస్తున్నా సీఎం రేవంత్ స్పందించపోవడం సిగ్గుచేటన్నారు. యూనియన్ నేతలను పిలిచి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. దీక్షలో యూనియన్ నాయకులు బండి విజయ్, వాకిటి అశోక్, గోపాల్, రవీందర్ పాల్గొన్నారు.

# కరెంటు కోత.. ఉక్క పోత

### గాలోస్తే కరెంట్ కట్

**దేవరకద్ర, జూన్ 28 ప్రభాతవార్త:** ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతతో పాటు గాలిలో తేమశాతం తగ్గడంతో ఉక్కపోత మొదలైంది. దానికి తోడు పగటిపూటే గంటల కొద్ది విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండడంతో కౌకుంట్ల మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రోజుకు ఐదు నుంచి పది సార్లు కరెంటు పోతుండడంతో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. అయితే విద్యుత్ సిబ్బంది మరమత్తుల పేరుతో ఉదయం, సాయంత్రం, వేళలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండడంతో కౌకుంట్ల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లల ఇబ్బందులు చెప్పలేనివిగా ఉన్నాయి. అయితే విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం మరమతుల పేరుతో కరెంటు కోత విధించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వేళా పాల లేకుండా కోతలు విధిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

***గాలోస్తే కరెంట్ కట్.....***

ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తున్న సమయంలోను విద్యుత్ సరఫరకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొద్దిపాటి గాలివీచినా సరే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసిన సరే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కౌకుంట్ల పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. కొన్నిసార్లు వర్షం వస్తే, గాలోస్తే, రాత్రంతా విద్యుత్ సరఫరా లేక చీకట్లోనే గడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం, వర్షాకాలంలో లోడ్ కు తగిన విధంగా ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత విద్యుత్ ఏఈ, అధికారులు స్పందించి, కనీసం వర్షాకాలంలోనైనా, కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని కౌకుంట్ల పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.






కౌకుంట్ల సబ్‌స్టేషన్

### నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి

## వైద్య సేవల్లో మంచి పేరు తీసుకురావాలి

- వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించం..
- రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈఓ పి.ఉదయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- వైద్య సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ఆరోగ్యశ్రీ సీఈఓ, కలెక్టర్
- వైద్య సేవల మెరుగుదలకు ఆరోగ్యశ్రీ సీఈఓ, కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు



ఆసుపత్రిని సందర్శిస్తున్న రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈఓ పి.ఉదయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 28 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈఓ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈఓ ఉదయ్ కుమార్, కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఐసీయు,ఆర్ఐసీయు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు,తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజి, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్, ఇతర విభాగాలను సందర్శించారు. గతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్ లైన్ విధానంలో స్టాండర్డ్స్‌ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సందర్శించి కళాశాలలో వసతులు, సౌకర్యాలు, సిబ్బంది, నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు.ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు,డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ)మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం ఉన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా పి. ఉదయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసేలా అత్యధిక నిధులు ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. అన్ని విభాగాలపనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. తాను క్రమం తప్పకుండా ఆసుపత్రిని తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవిని ఆదేశించారు. తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని వారు సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. –మిగతా4లో..

## రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని, అందులో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 362కోట్ల రూపాయల రుణమాఫీ అందించినట్లు చెప్పారు. పట్టణ కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మంత్రి రైతులకు ఉచిత కంది విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని రైతులకు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తల పరిశోధనలో ఉత్పత్తి చేయబడ్డ విత్తనాలను రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. రైతులు పంటలు పండించి ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రతి రైతు విత్తనాలను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదగాలన్నారు. రానున్న రోజుల్లో రైతు సంక్షేమానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వ్యవసాయ అధికారుల శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటిస్తూ వ్యవసాయంలో మార్పులకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా మంత్రి డా.వాకిటి శ్రీహరి రైతులకు సూచించారు. రైతుబంధు కూడా తొమ్మిది రోజుల్లో రూ. 9000 కోట్లు రైతు బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన ఘనత మా పార్టీదేనని మంత్రి అన్నారు. రైతులంతా ఆర్థికంగా బలపడాలన్నదే రైతుబిడ్డగా తన లక్ష్యమన్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల్లో ప్రతి వారం రైతులకు సలహాలు, సూచనలు చేస్తారని, కార్తుల ప్రకారంగా ఎప్పుడు విత్తనాలు కావాలో ఆ విధంగా అందించే ప్రయత్నం చేయాలని మంత్రి వ్యవసాయ అధికారులనుఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ నగేష్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి మిథున్ చక్ర వర్తి, ఏఈఓలు విజయ్, వీణ, యోగేశ్వరరెడ్డి, చందన, వైష్ణవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్‌నాయకులు కట్టా సురేష్, రవికుమార్, ఆంజనే యులు, చెన్నయ్య గౌడ్, గోవర్ధన్, హేమ సుందర్, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు కంది విత్తనాలు అందజేస్తున్న మంత్రి

## గ్రామాలన్ని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామాలుగా మారాలి

**గద్వాలటౌన్,జూన్ 28, ప్రభాతవార్త:** జిల్లాలో గల ప్రతి గ్రామం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025 లో ఉత్తమ ర్యాంకుల వైపు సాగేలా అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. శనివారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025 కార్యక్రమానికి సంబంధించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, త్వరలో కేంద్ర బృందం ఆకస్మికంగా కొన్ని గ్రామాలను సందర్శించి పరిశుభ్రత స్థాయిని పరిశీలించే అవకాశం ఉన్నందున,ముందుగా అన్ని గ్రామాల్లో పరిశుభ్రత చర్యలను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తడి చెత్త – పొడి చెత్త వేరు చేయడం, గృహస్థాయిలో వృథాల వేర్పాటు నిరంతరంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అదనంగా, గ్రామ సచివులు మరియు పంచాయతీ సిబ్బంది ప్రతిరోజూ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణం,తడి చెత్త ప్రాసెసింగ్ షెడ్లు, వృథాల వేర్పాటు యూనిట్లను ఏర్పాటు చేసి వాటిని సక్రమంగా నిర్వహించాల్సిందిగా సూచించారు.పరిశుభ్రతలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు,ఎంపీడీవోలు,సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ



**అయిజ, జూన్ 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిందనూరు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం 126 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, విద్యార్థులకు అవసరమైన కిట్ లను ఉచితంగా గ్రామానికి చెందిన జి. పావనివిద్యాసాగర్,ఎం. బసవ రాజ్‌లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటివేషనల్ స్పీకర్ మేడికొండ వెంకటేష్, హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు ఇబ్బంది పడకుండా దాతలు ఉచితంగా స్కూల్ బ్యాగ్ లో అందించడం అభినందనీయమని తల్లిదండ్రులు,విద్యార్థులను ప్రభుత్వపాఠశాలలో చదివించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఐ యూత్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ యువత పాల్గొన్నారు.

## కలెక్టర్ స్పందించి డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయుడిను వెనక్కి రప్పించాలి

◆ సిపిఎం వీపనగండ్ల మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి



మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి

**వీపనగండ్ల,జూన్ 28, ప్రభాత వార్త;** ఉపాధ్యాయులను చదువులు చెప్పమంటే కేసులు బనాయిస్తారా అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి బాల్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం నాడు సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డిప్యూటేషన్ పై బదిలీ అయిన ఇంగ్లీష్ ఉపాధ్యాయిని వెంటనే వెనక్కి రప్పించాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23న ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు ఆపాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేసిన ప్రజాసంఘాల నేతలను పోలీసులు బైండోవర్ చేయడంపై ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ఏమిటని ఆయన అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు. పడుతున్నారని వనపర్తి జిల్లా కలెక్టర్ స్పందించి వనపర్తి బాలురు ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడి డిప్యూటేషన్ ను రద్దుచేసి వీపనగండ్ల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు రప్పించాలిప్రజా సంఘాల నేతలపై కేసులు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బాలస్వామి, మండల కమిటీ సభ్యులు సి.హెచ్ వెంకటయ్య,ఆశన్న,ఈశ్వర్‌మండల నాయకులు వెంకటేశ్వర్ గౌడ్,శేఖర్ రెడ్డి, వెంకటయ్య, నవీన్, వెంకన్న గౌడ్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

**ఉట్కూరు జూన్ 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పాతపేట వీధికి చెందిన కమ్మరి బాలరాజ్ (35) శనివారం ఉదయం ఇంటిదగ్గర అస్వస్థతకు గురయ్యాడని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నారాయణపేట ఆసుపత్రికి తరలించగా పరీక్షలు నిర్వహించలోపే మరణించాడని వైద్యులు తెలియజేశారు. మృతుడు కుటుంబానికి భార్య సువర్ణ, ముగ్గురు పిల్లలు ఉన్నారని కుటుంబ యజమాని మరణించడంతో కుటుంబం అనాధ అయిపోయిందని బాలరాజు మృతికి మాజీ సర్పంచ్ సింగల్ విండో చైర్మన్ ప్రకాష్ రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి, సంతాపం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

కాంగ్రెస్ పార్టీ హామీలు నమ్మి ఓట్లేస్తే ప్రజలను నట్టేట ముంచారు: బాసు హనుమంతు నాయుడు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాసు హనుమంతు నాయుడు

**గద్వాలటౌన్, జూన్ 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేస్తే రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచారని గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు అన్నారు. శుక్రవారం గద్వాలని యోజకవర్గం ధరూర్ మండలం నీలహళ్ళి గ్రామంలో హనుమంత్ నాయుడు సమక్షంలో వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలోనీ స్థానిక దేవాలయలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అవరణలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి పాలనలో 545 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్ని ఉండి అల్లుని నోట్లో శని అన్నట్లు పరిపాలన చేతకాక ప్రజలను నానా ఇబ్బంది పెట్టడాన్ని ఖండించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల తరపున పోరాటం చేసి సంక్షేమ పథకాలు అమలు సాధిస్తామని అన్నారు.ప్రజలు కెసిఆర్,రేవంత్ పాలన బేరీజు వేసుకొని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులు మరణిస్తే రైతు బీమా పథకం ద్వారా ప్రతి రైతుకు ఐదు లక్షల రూపాయలను ప్రమాద బీమా ఇచ్చారని గుర్తు చేశారు. కానీ నేడు రాక్షస పాలన కొనసాగిస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్ ఏ కారణం చేత రైతు మరణించిన ఆ కుటుంబానికి అండగా ఉండకుండా ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయడం చేతకాక రైతు బీమా రాకుండా చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు.అబద్దపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ పార్టీని బొంద పెడతారని బీఆర్ఎస్ కు పట్టం కడతారని తెలిపారు. మొదటిసారి గ్రామానికి విచ్చేసిన నన్ను పెద్ద ఎత్తున స్వాగతం పలికిన నిలహళ్లి గ్రామస్తులకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, చక్రధర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్,మోనేష్,చక్రధర్‌రెడ్డి, జాంపల్లి భరత్ సింహారెడ్డి,వెంకటేష్ నాయుడు, డి.శేఖర్ నాయుడు,గాజుల కృష్ణారెడ్డి,శ్రీ రాములు,నక్క రవి,గోవిందు,అబ్రహం, ఓబులేష్, రామాంజనేయులు,హనుమంతు,రేలంగి,నర్సింహులు,రాజు,వీరేష్,ఆంజనేయులు,గోవర్ధన్,తిమ్మప్ప,పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు,మరియు నిలహళ్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



మొక్కలు నాటుతున్న నాయకులు

**నవాబుపేట, జూన్28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. మండల పరిధిలోని రామ్‌సింగ్ తండా గ్రామ శివారులో అధికారులు, నాయకులతో కలిసి శనివారం వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ మండలంలోని సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం అన్నారు. ప్రజల మనుగడకు చెట్లు ఉండాలి కాబట్టి ప్రభుత్వం రోడ్ల వెంబడి కానీ ఊర్లలో కానీ పండ్ల చెట్లు, వేప చెట్లు ఎక్కువగా పెంచేలా చూడాలన్నారు. మొక్కలు నాటే సందర్భంలో విద్యుత్ వైర్ల కింద నాటకుండా అధికారులు ఇతర స్థలాలను ఎంపిక చేసుకోవాలన్నారు. రోడ్ల వెంబడి నాటే మొక్కల విషయంలో విద్యుత్ వైర్లకు ఇబ్బందులు కాకుండా చిన్నగా పెరిగే మొక్కలను విద్యుత్ వైర్లు ఉన్నచోట నాటుతూ లేనిచోట ఏపుగా మొక్కలను నాటాలన్నారు. మొక్కలు నాటి సమాజంలోని ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్క సంరక్షణ చూసుకోవాలన్నారు. అకారణంగా చెట్లు నరికితే జరిమానాను ఆ వ్యక్తులకు తప్పక విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీఓ నజీర్ అహ్మద్, ఏపీవో జ్యోతి, ఎఫ్ఏ ప్లాంటేషన్ సూపర్వైజర్ టిఎఎఫ్ ఏలతోపాటు పాటు గ్రామ ప్రజా ప్రతినిధులు అంబదాస్, భాస్కర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్లను వేగవంతం చేయండి

◆ చిన్నోనిపల్లె, నెట్టెంపాడు పనులపై దృష్టి పెట్టండి ◆ మంత్రులకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే విజయుడు



మంత్రులకు వినతి పత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

**మానవపాడు,జూన్ 28 ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి రైతుల ఇబ్బందులను తొలగించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంత్రికి విన్నవించారు. శనివారం జిల్లాలోని జూరాల ప్రాజెక్టు సందర్శనకు రాష్ట్ర నీటపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి,మంత్రి వాకిటి శ్రీధర్ వచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి జిల్లాలోని సాగునీటి సమస్యలను రైతుల తరఫున వివరిస్తూ ఎమ్మెల్యే విజేయుడు వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్డీఎస్ ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలోప్రధానంగా రైతులకుఆయువుగా భావించే మల్లమ్మ కుంట, వల్లూరు, జూలకల్లు రిజర్వాయర్లను పూర్తిచేసి ఆర్డీఎస్ ఆయకట్టులో డిస్ట్రిబ్యూటర్ వరకు నీరు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.చిన్నోని పల్లె నుండిఆర్డీఎస్‌కు లింకు కలిపి ఆయకట్టుకు మరింత జీవం అందించాలని ఆయన మంత్రిని కోరారు. ప్రస్తుతం ఉన్నతుమ్మిళ్ల మోటార్ల ద్వారా ఆయకట్టుకు నీరు అందు తున్నప్పటికీ అది తాత్కాలిక ప్రయోజనంగా మారుతుందని, రిజర్వాయర్లను నిర్మించి, ఆయకట్టుకు శాశ్వత ప్రయోజనం కల్పించి రైతులకు భరోసా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఉపాధి హామీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ నర్సింగ రావు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగ రావు

**గద్వాలటౌన్, జూన్ 28, ప్రభాతవార్త:** జిల్లాలో పంచాయతీరాజ్ , ఉపాధిహామీ పథకాల కింద కొనసాగుతున్న పనులను వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ మరియు ఉపాధి హామీ పథకాల పనులు నాణ్యతకు ఎలాంటి తగ్గుదల లేకుండా,ప్రతీ పనిని సమయానికి పూర్తిచేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు అందేలా ప్రతి పనిని శాస్త్రీయంగా,పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో పారదర్శకత, సమన్వయం,మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అధికారులందరూ పరస్పర సమన్వయంతో పని చేస్తూ, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజినీర్లు, డిప్యూటీ ఈఇలు, క్యూసీలు, ఏ.పీ.వి.ఓ లు,ఈ.సి లు,అన్ని మండలాల పరిషత్ అభివృద్ధి అధికారులు,తదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలి

### సివిల్ జడ్జ్ మహమ్మద్ మునావర్ హుస్సేన్




మాట్లాడుతున్న జిల్లా సివిల్ జడ్జి మహమ్మద్ మునావర్ హుస్సేన్

**దేవరకద్ర, జూన్ 28 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకొని, చట్టాలను గౌరవించాలని జిల్లా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ మునావర్ హుస్సేన్ సూచించారు. శనివారం డోకూర్ సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించి, పలు చట్టాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ సివిల్ జడ్జ్ మొహమ్మద్ మునావర్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి చట్టాలు ఎంతగానో తోడ్పడతాయి అన్నారు. బాలబాలికలపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠినమైన శిక్ష తప్పదని,వేధింపుల విషయంలో సుప్రీంకోర్టు నుంచి జిల్లాస్థాయి వరకు కఠినమైన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. మీరు ఏదైనా సమాచారం గురించి తెలుసుకోవాలన్నప్పుడు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. వినూత్న ఆవిష్కరణలు విద్యార్థుల ఆత్మ విశ్వాసాన్ని పెంచడంతో పాటు, సమాచార నైపుణ్యాలు,సృజనాత్మకతనుపెంపొందించేందుకు దోహదపడు తుందన్నారు. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కోసం చట్టం అందించే అవకాశాలు, విద్యార్థుల హక్కుల గురించి వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే మంచి స్థాయికి చేరుకుంటారని తెలిపారు. చట్టాలపై అవగాహన పెంచుకొని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ మునావర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎస్సై బి నాగన్న, దేవరకద్ర ఎంఈఓ బలరాం, కస్తూర్బా ప్రిన్సిపల్ అనురాధ, జిల్లా న్యాయవాదులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, దేవరకద్ర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



ఎంపీడీఓకు సార్వత్రిక సమ్మె నోటీసును అందజేస్తున్న కార్మికులు, సాంబశివుడు

**దేవరకద్ర, జూన్ 28 ప్రభాతవార్త:** కార్మికుల కనీస హక్కుల సాధనకై జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టి యుసిఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ కార్మిక సంఘం సమ్మె నోటీసును కౌకుంట్ల మండల ఎంపీడీవో శివప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడుదారులు ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, 2025 జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోని కార్మికులు, ఉద్యోగులు, జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్లు, పిలుపునిస్తున్నాయన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వారి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్‌ను చట్టబద్ధం చేసింది. రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చింది. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్యవర్గంపై ఉన్నదని టియుసిఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, వెంకటయ్య, వెంకటేష్, చేన్నమ్మ, శీను, అంజమ్మ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాటల పల్లకి సదస్సును జయప్రదం చేయండి

**వీపనగండ్ల, జూన్28, ప్రభాతవార్త;** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు జరుగు పాటల పల్లకి సదస్సును జయప్రదం చేయాలని సీనియర్ పాటల కళాకారుడు మీసాల రాము కళాకారులను కోరారు. శనివారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాల దగ్గర పాటల పల్లకి వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ కళాకారులు ఎవరైతే ఉన్నారో గత రాష్ట్ర ప్రభుత్వం అప్పట్లో కొందరి కళాకారులకు ఉపాధి ఉద్యోగ భద్రతను కల్పించడం జరిగిందని అందులో కొంతమందిని తీసుకొని ఇంకొంత కళాకారులను ఉపాధి కల్పించకుండా వదిలేసిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అటువంటి కళాకారులు ఎవరైతే ఉన్నారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారిని విస్మరించకుండా ఎవరైతే కళాకారులు ఉన్నారో వారికి కూడా ఉపాధి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి ఉమ్మడి జిల్లాలోని కళాకారులు అందరు కూడా హాజరు కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా పాటల పల్లకి వ్యవస్థాపకుడు అయిన నేరెళ్ల కిషోర్ హాజరు కావడం జరుగుతుందని ఆయనతో పాటు ప్రజాప్రతినిధులు కూడా ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, సిపిఎం నాయకులు ఆశన్న, తోపాటు కళాకారులు పాము నాగులు, మీసాల నాగరాజు, పాము పెంటయ్య పాల్గొన్నారు.

## ఎంవీఎస్‌కు మహర్దశ

-కనీస వసతుల కల్పనకు రు.17లక్షల నిధులు

-ఎంవీఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భీంరెడ్డి

**మహబూబ్‌నగర్,జూన్ 28,ప్రభాతవార్త :** యాభై ఏళ్ల చరిత్ర ఉన్న ప్రభుత్వ ఎంవీఎస్ జూనియర్ కళాశాలకు మహర్దశ కల్గనుంది.కళాశాలలో కనీస వసతుల పునరుద్ధరణకు ఇంటర్ బోర్డు రు.17లక్షల నిధులు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భీంరెడ్డి 'ప్రభాతవార్త'తో తెలిపారు.అర్ధశతకం దాటికి కళాశాల తరగతి గదులు,టాయిలెటరీస్,మంచినీటి వసతి కల్పనకు నిధులు వెచ్చిస్తున్నట్లు డాక్టర్ భీంరెడ్డి తెలిపారు.తరగతుల శ్లాబ్ పైకప్పుల పునరుద్ధరణకు ఈనిధులు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పక్షం రోజుల క్రితం కళాశాలను సందర్శించి తరగతి గదుల్ని పరిశీలించారని,కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు కనీస వసతుల గురంచి ఆరా తీశారని తెలిపారు.ఎమ్మెల్యే యెన్నం చొరవ వల్ల తమ కళాశాల పునరుద్ధరణకు నిధులు మంజురు అయ్యాయని తెలిపారు.ప్రస్తుతంతమ కళాశాలలో నూతనంగా వివిధ కోర్సులలో చేరేందుకు విద్యార్థిని విద్యార్థులు ఆసక్తిని కనబరుస్తున్నారని,ప్రస్తుతం కళాశాల ప్రథమ సంవత్సరంలో దాదాపుగా రెండొందల మంది అడ్మిషన్లు తీసుకున్నారని చెప్పారు.ఇంటర్ ద్వితీయలో ప్రస్తుతం 180మంది విద్యార్థులున్నారని పేర్కొన్నారు.తాను 2021లో కళాశాలలో ప్రిన్సిపాల్‌గా చేరేప్పుడు కళాశాలలో కేవలం 218మంది మాత్రమే విద్యార్థులుండే వారని,తన కృషి వల్ల ప్రస్తుతం కళాశాలలో దాదాపుగా నాల్గొందల మంది విద్యార్థిని విద్యార్థులున్నారని తెలిపారు.తమ కళాశాలకు నిధులు మంజురులో సహకరించిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ఎంతో రుణపడి ఉంటామని ప్రిన్సిపాల్ డాక్టర్ భీంరెడ్డి తెలిపారు.

## మంత్రికి అభినందనలు తెలిపిన వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు

**నారాయణపేట టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిని వ్యాయామ ఉపాధ్యాయసంఘం నారాయణపేట జిల్లా నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రితో వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత సంవత్సరము ప్రమోషన్లు కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతూ బిపిఎడ్ అర్హతలు కలిగి మిగిలిపోయిన 100 వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను ఎస్ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా ఉన్నతీకరించాలని కోరారు. నారాయణపేట మక్తల్ మినీ స్టేడియాలలో అన్ని క్రీడా వసతులు కల్పించి, బాలికలకు వసతి గృహం ఏర్పాటు చేయాలని, ప్రతి అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో పీఈటీలను నియమించాలని, సీఎం కప్ విధి నిర్వహణలో పాల్గొన్న వ్యాయామ ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు కల్పించాలని, సంఘ అధ్యక్ష కార్యదర్శులు వెంకటప్ప బాలరాజు కోరారు.



మంత్రికి అభినందనలు తెలుపుతున్న దృశ్యం

## అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కృష్ణ, జూన్28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హిందూపూర్ గ్రామం కేజీబీవీలో ఒక హెడ్ కుక్,నాలుగు అసిస్టెంట్ కుక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఈనెల జూన్ 30 నుంచి జూలై 4 గడువు తేదీ వరకు ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని కృష్ణా మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఒక్రపకటనలో తెలిపారు.హెడ్ కుక్‌కు పెద్ద సమూహానికి వంట చేసిన అనుభవంతో పాటు పదవ తరగతి ఉత్తీర్ణులై, స్థానికంగా ఉంటున్నటువంటి మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అసిస్టెంట్ కుక్ పోస్టుకు ఏడవ తరగతి ఉత్తీర్ణురాలై స్థానికంగా ఉన్నటువంటివారు, వయస్సు 18 నుంచి 35 సంవత్సరాలు కలిగిన వారై ఉండాలన్నారు.ఆసక్తి ఉన్నవారు కృష్ణ మండల విద్యాధికారి కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు.

## కొత్తకప్పెట యుపిఎస్‌ను సందర్శించిన ఏఎంఓ

**భూత్పూర్,జూన్ 28,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం కొత్తకప్పెట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల(యుపిఎస్)ను జిల్లా విద్యాశాఖ అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్(ఏఎంఓ)దుంకుడు శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు.విద్యార్థుల సర్కిల్ టైం పీరియడ్‌ను ఏఎంఓ దుంకుడు పరిశీలించారు.పాఠశాలలోని తంగతి గదుల్ని,ఉపాధ్యాయులబోధనాపద్ధతుల్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పి ఇక్రమ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడప వెంకటనారాయణ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్

**నారాయణపేట, జూన్28 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు డా. శృతి. డా. ప్రతిభ భారతి, టిబి సూపర్‌వైజర్ శ్రీధర్, ప్రసాద్ మెగా హెల్త్ క్యాంపులో టీబీ ఎంబీఏ, ఐహెచ్‌సి, టిబి, ఆర్బీఎస్, వీడిఆర్ఎల్, హెచ్చి బిపి లాంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు పూర్తిస్థాయిలో ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యాధులకు ప్రత్యేకంగా ఎక్స్‌రేలు కూడా తీయడం జరుగుతుందని అన్నారు. పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్న వారికి పూర్తిస్థాయిలో మందులు ఉన్నాయని అన్నారు. ప్రజలందరూ ఈ క్యాంపులు సద్వినియోగం చేసుకొని మీఆరోగ్యాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అనురాధ, ముస్కాన్, డబ్ల్యుటి దశరథ్, ఆశ వర్కర్స్ అంజమ్మ, కృష్ణవేణి, నర్సమ్మ, కల్పన వెంకటేశ్వరి, జయ, రేణుకలు ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా పెట్రోల్ పంపు ప్రారంభోత్సవం

**నారాయణపేట టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం కొల్లంపల్లి గ్రామ సమీపంలో నారాయణపేట మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్, బిఆర్‌యస్ సీనియర్ నాయకులు కన్నా జగదీష్ నూతనంగా నిర్మించిన పెట్రోల్ పంపును శనివారం మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఆర్ రెడ్డి ప్రారంభించి ప్రత్యేక పూజలోపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల సీనియర్ నాయకులు,యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**నారాయణపేట టౌన్, జూన్ 28 ప్రభాతవార్త:** లా మొదటి సంవత్సరం చదువుతున్న లా కళాశాల విద్యార్థినిపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. కలకత్తాలో లా కళాశాల విద్యార్థిపై జరిగిన దాడికి వ్యతిరేకంగా శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్యనారాయణ చౌరస్తాలో పిడిఎస్‌యు నాయకుల ఆధ్వర్యంలో నిరసన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో లా న్యాయశాస్త్రం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని (24) తను చదువుతున్న కాలేజీలోనే, అదే కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు, మరో పూర్వ విద్యార్థి కలిసి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడడం సిగ్గుచేటు, బాధితురాలిని కళాశాల సెక్యూరిటీ గార్డు గదిలోకి ఈడ్చుకెళ్లి మరీ వివస్త్రను చేసినిందితుల్లో ఓయువకుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడుతుంటే ఆ సమయంలో అక్కడున్న ఇద్దరు దుండగుడి నుంచి అమ్మాయిని కాపాడకుండా అతనికి సపోర్ట్ చేసిన కిరాతకులను నడిరోడ్డుపై ఉరితీయాలని అన్నారు. ఈ సంఘటనలో తృణమూల్ కాంగ్రెస్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు లా విద్యార్థికి సపోర్టుగా నిలవకుండా అఘాయిత్యంలో భాగం, నిందితుడికి సహకరించడం సిగ్గుచేటని మండపడ్డారు. ఇలాంటి దుర్మార్గులు ఆడపిల్లలపై దాడులకు, అత్యాచారాలకు ఒడిగడుతూ రోజు రోజుకు రెచ్చిపోతుంటే ప్రభుత్వాలు మాత్రం సంఘటన జరిగినప్పుడు దుండగులను అరెస్టు చేసి జైల్లో పెట్టి రోజులు, సంవత్సరాలు మేపుతున్నారు అన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడ్డ దుండగులను నడిరోడ్డుపై ఉరితీయాలని, అమ్మాయిల రక్షణకై ప్రతి కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. లా కళాశాల విద్యార్థిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను అతి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, శివరంజని, అనూష, హేమలత, రాధిక, అనురాధ, అరుణ, పూజ, నవీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా మీద దాడి ప్రజాస్వామ్యం మీదనే దాడి

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్

**నారాయణపేట టౌన్,జూన్ 28 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో ఓ న్యూస్ చానెల్ ఆఫీస్ మీద బిఆర్ఎస్‌కి సంబంధించిన వారు దాడి చేయడం ప్రజాస్వామ్యం మీద దాడి చేయడం పత్రికల హక్కులను కాలరాయడమే అన్నారు. నారాయణపేట సిపిఐ (ఎంఎల్) డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ పత్రికల మీద దాడి విలేకరుల మీద దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రోజురోజుకు పత్రిక విలేకరుల మీద ఆఫీసుల మీద దాడి చేయడం వారి హక్కులని కాలరాయడమే అన్నారు. పత్రిక విలేకరులకు ప్రభుత్వాలే రక్షణ కల్పించాలనిఆయన డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌ని ఓ న్యూస్ ఆఫీస్ మీద దాడి చేయడన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దాడి చేసిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకొని వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.అలాగే రాజకీయ పార్టీ నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడే వారిని ప్రోత్సహించడంకూడా సిగ్గుచేటని అలాంటి వారిని పార్టీల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు.అలాగే సమాజంలో పత్రికా విలేకరుల హక్కులను ప్రభుత్వమే కాపాడాలని డిమాండ్ చేశారు.

## ప్రగతికి ప్రాణం పచ్చని చెట్లు

**మద్దూర్, జూన్28 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని బూనీడు గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎకో గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు 50 మొక్కలు నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ ఇంటికి రెండు చెట్లు నాటాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ప్రగతికి ప్రాణం పచ్చని చెట్లేనని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.భాను ప్రకాష్ రెడ్డి, కె. శ్రీలత, కే శివాజీ, అహ్మద్ అలీ, వనజ, సుజాత, నరేష్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి వైద్య సేవల్లో మంచి పేరు తీసుకురావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. వీరి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, వైద్య విభాగాల అధిపతులు, వైద్యులు, కళాశాల వైద్య అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## మంత్రిని కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఇటిక్యాల, జూన్ 28 ప్రభాతవార్త :** రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, క్రీడా శాఖ మంత్రివాకిటి శ్రీహరిని శనివారం జూరాల ప్రాజెక్టు సందర్శనకు చేరుకోవడంతో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జోగుల రవి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## జూరాల డ్యాంకు ప్రమాదం లేదు..

(మొదటి పేజీ తరువాయి)

**కావాలనే తప్పుడు ప్రచారం.. అసత్యాలను నమ్మొద్దు : మంత్రి వాకిటి శ్రీహరి**

రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల మరియు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు ఎంతమాత్రం ఒడిదుడుకులు వచ్చినా తట్టుకుని నిలబడిన విశ్వసనీయ ప్రాజెక్టు అని పేర్కొన్నారు. 2009లో వచ్చిన భారీ వరదల సమయంలోనూ రోజుకి 12లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినప్పటికీ, ప్రాజెక్టు ఎంతమాత్రం నష్టాన్ని ఎదుర్కొనలేదని అన్నారు. ప్రజల్లో ఆందోళన కలిగించేందుకు కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి అసత్యాల్ని నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

– గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందని, సాగునీటి లభ్యత పెరిగిందని అన్నారు. ర్యాలంపాడు ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచేలా రెండు నుంచి నాలుగు టీఎంసీల నీటిని నిల్వ చేసే పనులను వేగవంతం చేయాలని మంత్రిని అభ్యర్థించారు. జూరాలపై భారీ వాహనాలు రాకుండా రోడ్ కం బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

–రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంతో సమన్వ యం జరిపి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను తొలగిస్తే నీటి నిల్వ సామర్థం మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, మాజీఎమ్మెల్యే సంపత్ కుమార్, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఇంజినీర్ఇన్‌చీఫ్ ఓ అండ్ ఎం శ్రీనివాస్, డ్యామ్ సేఫ్టీ చీఫ్ ఇంజినీర్ టి. ప్రమీలా, వనపర్తి చీఫ్ఇంజినీర్ ఏ.సత్యనారాయణరెడ్డి, గద్వాలసూపరింటెండింగ్ఇంజినీర్ రహీంఉద్దీన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి అండగా మానవత ఫౌండేషన్



**కల్వకుర్తి, జూన్28 ప్రభాతవార్త:** ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు చేయూతనందించాలనే ముఖ్య ఉద్దేశంతో మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోల్కంపల్లి మరియు కొండారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 150 మంది విద్యార్థులకు ఉచితంగా రూ.1 లక్ష విలువ చేసే స్కూల్ కిట్స్‌ను పంపిణీ చేశారు. మానవత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా॥రమ్య సౌజన్యమాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా హెల్త్, ఎడ్యుకేషన్ సెక్టార్‌లో మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పరిసర ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎడ్యుకేషన్ సెక్టార్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మరియు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మానవతఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళి మోహనాచారి, మానవత ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇల్లు

**దేవరకద్ర, జూన్ 28 ప్రభాతవార్త:** నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు. శనివారం కౌకుంట్ల మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న, ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బండారి ఎల్లప్ప ఇండ్లకు మార్కింగ్ ఇచ్చి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువజన అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ గతంలో ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే, ప్రస్తుతం 10 సంవత్సరాల తర్వాత కూడా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇండ్లు రావడం చాలా సంతోషకరమని అన్నారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేరుస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కురువ కొండన్న, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, బడుగుల విష్ణువర్ధన్ రెడ్డి, టౌన్ యూత్ ప్రెసిడెంట్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా జగన్నాథ రథయాత్ర

- పాలమూరులో మార్మోగిన హరే రామ నామస్మరణ
- వందలాదిగా పాల్గొన్న భక్తులు
- రథం లాగి యాత్ర ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్28, ప్రభాతవార్త:** పాలమూరు హరే రామ..హరే కృష్ణా.. నామస్మరణతో మార్మోగింది. ఇస్కాన్ వృక్ష కేంద్రం పాలమూరు శాఖ ఆధ్వర్యంలో జగన్నాథ రథ యాత్ర వేడుకలు వైభవంగా కొనసాగాయి. వందలాదిగా భక్తులు యాత్రలో పాల్గొని తన్మయత్వం పొందారు. టీటీడీ కల్యాణ మండపం వద్ద ప్రారంభమైన వేడుకల్లో ఎంపీ డీకే అరుణ పాల్గొని శ్రీకృష్ణుని పూజలు చేసిన హారతులు ఇచ్చి, రథం లాగి జగన్నాథ రథయాత్రను ప్రారంభించారు. టీటీడీ కల్యాణ మండపం నుంచి న్యూ టౌన్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ సర్కిల్, అశోక్ టాకీస్, గడియారం చౌరస్తా, తెలంగాణ చౌరస్తా మీదుగా టీటీడీ కల్యాణ మండపం చేరుకున్నది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి గీతాలు, భజనలు చేశారు. పట్టణమంతా హరే రామ్.. హరే కృష్ణా నామస్మరణతో మార్మోగింది.

**జయములివ్వు జగన్నాథ: ఎంపీ డీకే అరుణ**

జగన్నాథుని ఆశీస్సులు పాలమూరు ప్రజలందరిపై ఉండాలని ఎంపీ డీకే అరుణ వేడుకున్నారు. ప్రతియేటా ఇస్కాన్ ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున పాలమూరులో జగన్నాథ రథ యాత్ర నిర్వహించడం అభినందనీయమనారు. దేశాన్ని 2047కల్లా వికసిత్ భారత్‌గా తీర్చి దిద్దాలన్న లక్ష్యంతో మోడీ ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ తరుణంలో మన ప్రధాని మోదీకి జగన్నాథుని ఆశీస్సులు మెండుగాఉండాలని కోరుకున్నారు. ఇకపై మనంచేసే ప్రతి పనిలోనూ విజయం ఇవ్వాలని జగన్నాథుడిని వేడుకుంటున్నామన్నారు. మహబూబ్‌నగర్‌మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌గౌడ్ రథయాత్రలో పాల్గొని మాట్లాడారు, యాత్రంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అశేషజన సంద్రంలోజగన్నాథుడిదర్శిచుకునిపట్టణం సుభిక్షంగాఉండాలని మనసారా కోరుకున్నట్లు తెలిపారు.



యాత్రను ప్రారంభిస్తున్న ఎంపీ డీకే అరుణ

## నాణ్యమైన విద్యను మెరుగైన భోజనాన్ని అందించాలి

◆విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కోసం చర్యలు
◆విద్యా మేధస్సుతో పాటు వసతులపై దృష్టి
◆నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
◆తాడూర్ కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



విద్యార్థులకు సబ్జెకును బోధిస్తున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 28 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, మేడిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాడూర్ కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల విష యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల బోధనపాఠ్య పుస్తకాలు తదితర అంశాలను తరగతి గదిలో విద్యార్థులతో జిల్లా కలెక్టర్ అడిగితెలుసుకుని విద్యాబోధనను గమనించారు. వంట గది సామాగ్రి, పప్పు దినుసులు, వంట నూనె, సంబంధించినవి నాణ్యత పరిమాణాలతోఉండాలని, బాలికలకు మెను ప్రకారం భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచా లని, పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీలో ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ తరగతులు ప్రారంభమైన సీఈసీ ఇంటర్మీడియట్ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్మీడియట్ బోధన పద్ధతులు పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీలో ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభమైనందున అదనపు తరగతి గదుల మంజూరు, సోలార్ హీటర్ రిపేరు, పాఠశాల లోపలి ఆవరణలో ఫ్లోరింగ్ మరమ్మతులు, కేజీబీవీ ప్రాంగణం క్రీడాస్థలంగా మార్చేలా గ్రౌండ్ లెవెలింగ్, నీటి వసతి సౌకర్యాలపై కేజీబీవీ ప్రత్యేక అధికారిణి విజయ జిల్లా కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ సందర్భంగా సానుకూలంగా స్పందించి వసతుల కల్పనకు హామీ ఇచ్చారు. ఇంటర్మీడియట్లో 80 మందికి గాని 70 మంది నమోదు అయ్యారని మిగిలిన 10 మంది విద్యార్థినిలను నమోదు చేయించి 100 నమోదు ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. కేజీబీవీ బాలికల భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, బాలికల విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కేజీబీవీ ప్రత్యేక అధికారిని విజయ ఉన్నారు.

## అభిరామి రైతు ఉత్పత్తి దారుల సంఘం ద్వితీయ వార్షికోత్సవం

◆సభ సభ్యులుగా చేరి రైతాంగం ఐక్యం కావాలి ◆జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్



మాట్లాడుతున్న నాయకులు

**నారాయణపేట టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో అభిరామి రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ బి.యాదగిరి అధ్యక్షాతన శనివారం ద్వితీయ వార్షికోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, సుస్థిర వ్యవసాయ కేంద్రం రాష్ట్ర కో ఆర్డినేటర్ యాదవరెడ్డి హాజరై మాట్లాడుతూ సెంట్రల్ సెక్టర్ స్కీంలో భాగంగా నాబార్డ్ సంస్థ వారి సహకారంతో సుస్థిర వ్యవసాయ కేంద్రం వారి నిర్వహణలో కోటకొండ, అభంగాపూర్, తిరుమలపూర్, బండగొండ గ్రామాల రైతుల తో అభిరామి రైతు ఉత్పత్తిదారుల సంఘం కోటకొండ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సంఘంలో సభ్యత్వం పొందుటకు ఒక వ్యక్తి పది షేర్ల నుండి 20 షేర్ల వరకు కట్టి సభ్యత్వం పొందవచ్చు ఒక సేరు వంద రూపాయలు సభ్యత్వం పొందిన వారి వివరాలను నాబార్డ్ సంస్థ వారికి పంపిస్తే ఒక రైతు ఎంత అయితే షేర్ రూపాయలు కట్టి సభ్యత్వం పొందుతాడో సమానమైన రూపా యలు సంఘం అకౌంట్ కు నాబార్డు సంస్థ జమ చేస్తుంది. ఈ రకంగా అభిరామి సంస్థ 15 లక్షల రూపాయలను సభ్యుల ద్వారా సంస్థ ఖాతాలో జమ చేస్తే అదే మొత్తంలో 15 లక్షల రూ.లను గ్రాంటు రూపంలో నాబార్డ్ సంస్థ అభిరామి సంస్థ ఖాతాలో జమ చేస్తుంది. ఈ మొత్తం రూపాయలతో రైతులకు అవసరమైనటువంటి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సరసమైనధరలకు అందించడంతోపాటువివిధ రకాల ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు, రైస్ మిల్, దాల్ మిల్ తదితర నిర్వహణలు చేస్తూ సంస్థకు లాభాలు చేకూర్చి సంస్థలో ఉన్న ప్రతి సభ్యునికి ప్రతిషేరుదారునికి ఈ వచ్చిన లాభాలను పంపిణీ చేయడం జరుగుతుంది. రైతులు పండించిన పంటలను తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తి రాబట్టుటకు సంస్థ ప్రయత్నిస్తూ దిగుబడి అయిన రైతు పంటలకు గిట్టుబాటు ధరలకు అమ్ముకునే విధంగా మార్కెట్ సౌకర్యాన్ని సంస్థ కల్పించుటకు ప్రయత్నిస్తుందన్నారు. రైతులు సంఘంలో సభ్యత్వం పొందాలని రైతులని కోరారు. గత సంవత్సరం 2024 25 16 లక్షల బిజినెస్ సంఘం నిర్వహించిం దన్నారు. ఈ సంవత్సరం తెల్లా హంస విత్తన ఉత్పత్తి 20టన్నులు చేసిందన్నారు. ఈ సంవత్సరం బిజినెస్ అధికంగా జరుగుతుందని తెలిపారు. నాబాడు సహకారంతో వాటర్ షెడ్ పథకం, కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మాణం తదితర అవసరా లని నాబార్డ్ వారికి తెలియచేయడంతో వారు ఇచ్చుటకు సుముఖత వ్యక్తం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచు జయలక్ష్మి, కుమ్మరి గోవిందు, మాజీ ఎంపీటీసీ కొల్కొంది నర్సిములు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులుఎల్లరాజు, ప్రభంజన్‌రావు, బీజేపీ మండల నాయకులు కొంగరి రాములు, అభిరామిరైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ నారాయణ, నర్సి రెడ్డి, నర్సిములు, నారాయణరెడ్డి, బి.లక్ష్మి బాలకిష్టప్ప, లక్ష్మి, శివకృష్ణ, శ్రీనివాస్, వెంకటయ్య, సీఈవో వెంకటయ్య, అకౌంటెంట్ అశోక్ కుమార్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు

**పెబ్బేరు, జూన్28 ప్రభాతవార్త:** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లె శ్రీనివాసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధుల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా రాకుండా ప్రతి మంగళవారం, శుక్రవారం రోజు అందరూ డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న కొత్త బిల్డింగ్ త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు తెలిపారు. రంగాపురం గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం పరిశీలించారు. మండల వైద్యాధికారి డా. ప్రవళిక, హెల్త్ సూపర్‌వైజర్ నరసింహరావు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటాఎంట్రీ ఆపరేటర్ రాజేష్‌గౌడ్, ఫార్మసిస్ట్ కుమారి, స్టాఫ్‌నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, చరిత, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు ఘన సన్మానం



ఎంపీడీవోకు సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు, జూన్ 28 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం మండల ప్రజా పరిషత్‌లో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న రవీంద్రకు శనివారం రోజు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎంపీడీవో ఘన సన్మానం నిర్వహించారు. పెబ్బేరు ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నో సేవలు చేసిన ఎంపీడీవో రవీంద్రకు ధన్యవాదాలు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, మాజీసర్పంచ్ సురేందర్‌గౌడ్, నాయకులు యుగంధర్‌రెడ్డి, రామన్‌గౌడ్, యుగంధర్‌రెడ్డి, లక్ష్మణ్, తిమ్మన్న గారి రాములు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమరచింతలో సాయిచంద్ విగ్రహావిష్కరణ

- హాజరుకానున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్, జూన్ 28, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో ఆదివారం గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్, దివంగత సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరుకానున్నారు. కార్యక్రమానికి ఆయనతోపాటు మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, జిల్లాకి సంబంధించి మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొంటారు. జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ హాజరుకావాలని బీఆర్ఎస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం నాయకులు తెలిపారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి

**వనపర్తి రూరల్, జూన్ 28 ప్రభాతవార్త:** వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సునీల్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయురాలు గీతా దేవి సమక్షంలో దాదాపు 40 మంది విద్యార్థులకు బిజెపి రాష్ట్ర నాయకులు పురుషోత్తం రెడ్డి ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్యను అందిస్తున్నామని ప్రచారాలు చేసుకోవడం తప్ప నిరుపేద గ్రామీణ విద్యార్థులకు కావాల్సిన అవసరాలను తీర్చలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లా వ్యాప్తంగా ప్రాథమికోన్నత పాఠశాలలో పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు, మాజీ ఉపసర్పంచ్ హనుమంతు, వార్డు మెంబర్లు సాయన్న, బూత్ అధ్యక్షులు సోమన్న, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్వార్ సుమన్‌గౌడ్‌కు సన్మానం

**శ్రీరంగాపూర్, జూన్ 28 ప్రభాతవార్త:** ప్రముఖ సినీ హీరో తల్వార్ సుమన్ గౌడు శనివారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీరంగనాయక స్వామి దేవాలయంలో సీరియల్ షూటింగ్‌కు వచ్చిన సందర్భంగా పెబ్బేర్, శ్రీరంగాపురం గౌడ సంఘ నాయకులు సుమన్ గౌడ్ ని కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుమన్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గం ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ప్రజా సేవలో ఉండాలని ఆయన అన్నారు. శ్రీరంగాపూర్ దేవాలయం ప్రముఖమైనదని రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. తాను ఈ దేవాలయంలో సినిమా షూటింగులు చేశామని ప్రతి సినిమా బాగా నడిచాయని తనకు ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకువచ్చాయని అందుకే ఈ రంగనాయక స్వామి అంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ జనగీత కార్మిక తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడు, వెంకటేష్ గౌడ్, బస్వరాజ్ గౌడ్, ఎస్.రంగస్వామి గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సుమన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ప్రమాద భరితంగా ఊట బావి



ప్రమాదభరితంగా ఉన్న ఊటబావి

**ఉట్కూరు, జూన్28 ప్రభాతవార్త:** ఉట్కూరు మండలం పరిధిలోని పులిమామిడి గ్రామంలోని కోటవీధి ప్రాంతంలో ప్రమాద భరితంగా ఊట బావి ముళ్ళ పొదలతో నిండి ఉంది. రోడ్డు ప్రక్కన బావి ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందో నని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డుపై నిత్యం ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు వెళ్తుంటాయి. బావికి ప్రహరీ గోడ లేకపోవడంతో స్థానికులు కంచెను ఏర్పాటు చేశారు. రాత్రివేళలో అదుపు తప్పి వాహనాలు బావిలో పడే అవకాశం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముళ్ళపొదలు పెరగడంతో వర్షాకాలంలో విపరీతమైన దోమల బెడద ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి బావిని పూడ్చివేయాలని లేదా ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రారంభోత్సవానికే పరిమితమైన నీటి శుద్ధి కేంద్రం



నిరుపయోగంగా నీటి శుద్ధికేంద్రం

**దామరగిద్ద, జూన్ 28 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ విభాగము పంచాయతీరాజ్ శాఖ నిర్మించిన శుద్ధ జల కేంద్రం 2016 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు నిరుపయోగంగానే ఉంది. ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినపట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శుద్ధజల కేంద్రాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## మద్దూర్‌లో పని చేయని సీసీ కెమెరాలు



మున్సిపాలిటీ కార్యాలయం ముందు పనిచేయని సిసి కెమెరాలు

**మద్దూర్, జూన్28 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీలో పేరుకు మాత్రమే ప్రధాన చౌరస్తాలో సీసీ కెమెరాలు ఫిట్టింగ్ మాత్రమే చేశారు. అవి ఏమాత్రం పనిచేయడం లేదని మున్సిపాలిటీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా వస్తే యాక్సిడెంట్లు అయినప్పుడు చూద్దాం అంటే అక్కడ ఏం మాత్రం కనిపించదు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి సీసీ కెమెరాలను మరమ్మత్తు చేయించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## చిక్.. బుక్.. రైలే.. దానినిండా జెసిబిలే



జెసిబిలతో వెళ్తున్న గూడ్స్ రైలు

**దేవరకద్ర, జూన్ 28 ప్రభాత వార్త:** చిక్... బుక్... రైలే.... అదిరేను దీని స్టైలే... అంటూ 32 సంవత్సరాల క్రితం వచ్చిన జెంటిల్ మ్యాన్ సినిమా పాట... ఇప్పటికీ అందరికీ గుర్తుండే ఉంటుంది. పొగలు చిమ్ముతూ... వంకరలు తిరుగుతూ... చిక్....బుక్ అంటూ శబ్దం చేస్తూ వెళ్లే రైళ్లను ఎన్నిసార్లు చూసినా... చూసిన ప్రతిసారి చెప్పలేని అనుభూతిని ఇస్తుంది. అది ప్యాసింజర్ రైలు అయినా, గూడ్స్ రైల్వే అయినా, మన ముందు నుంచి వెళ్తుంటే అటువైపు చూడకుండా ఉండలేము. అటువంటి రైలుపై అడపాదడపా వాహనాలు, విమానాలు, ఓడల పార్ట్స్, తీసుకు వెళుతూ ముచ్చట లొలుకుతాయి. అటువంటి దృశ్యమే శనివారం దేవరకద్రలో కనిపించింది. హైదరాబాద్ వైపు నుండి... కృష్ణా మీదుగా రైచూర్ వెళ్లే గూడ్స్ రైలు అందరినీ ఆకట్టుకుంది. ఒకటి కాదు, రెండు కాదు, వందలాది జెసిబిలను తీసుకువెళ్తున్న తీరు సినిమాలో గ్రాఫిక్ దృశ్యాలను తలపించింది.

## పందుల బెడద తొలగించండి



స్వైర విహారం చేస్తున్న పందులు

**దేవరకద్ర, జూన్ 28 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలోని వివిధ కాలనీలలో పందుల సమస్య ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జనవాసాల్లో సంచరిస్తూ, వ్యాధుల్ని వ్యాపింప చేస్తున్నాయి. నివాస ప్రాంతాలకు దూరంగా ప్రత్యేక స్థలాలలో పందులు పెంచుకోవాల్సి ఉండగా గ్రామంలోని పలు వీధుల్లో ఇళ్ల మధ్యలో వదిలేస్తున్నారు. దీంతో చెత్తకుప్పలో, మురుగు కాలువలో అవి సంచరిస్తున్నాయి. వాటి కారణంగా చెత్త కుండీల వద్ద వీధుల్లో, స్వైర విహారం చేయడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా మారి, దోమలు విజృంభించి, ప్రజలు వ్యాధుల భారీన పడుతున్నారు. వివిధ కాలనీ ప్రజలు, పందులతో అనేక బాధలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి, పందులను ఊరికి దూరంగా తరలించాలని ప్రజలు కోరుతున్నారు.